# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 291 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 17 జూన్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




# వ్యవసాయ శాఖపై సీఎం సమీక్ష

## ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి

## అదనపు కలెక్టర్లకు యూరియా పంపిణీ బాధ్యత అప్పగించాలని ఆదేశం



**హైదరాబాద్, జూన్16 (నమస్తే ఉదయం)**

విత్తనాల సరఫరా నుంచి పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో నిర్దిష్ట కార్యచరణ అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వచ్చే వ్యవసాయ సీజన్ సాఫీగా జరిగేలా ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. బోనస్ వచ్చే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో సబ్సిడీ రేట్లతో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారానే బుక్ చేసే విధానం తీసుకురావాలని అన్నారు. రామగుండం కర్మాగారంలో ఉత్పత్తయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, ఎరువులపై వాస్తవ పరిస్థితిని వివరించాలని సీఎం తెలిపారు.

రైతుల వివరాల నమోదు: రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని సీఎం ఆదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల ..మిగతా 2లో



### హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం

# పూర్తి సహకారం

## తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు

## అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం

## రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్16 (నమస్తే ఉదయం)**

తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానిం చారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను ..మిగతా 2లో

### ఆరుట్లలో తెలంగాణ

# పబ్లిక్ స్కూల్

## నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, జూన్16 (నమస్తే ఉదయం)**



రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ స్కూల్‌ను బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో తన ఎక్స్ ఖాతా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ' 'భారతదేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది'.. అన్నది ఇకపై ఒక నినాదం మాత్రమే కాదు.. కళ్ల ముందు కనిపించే నిజం. ఆ నిజానికి సాక్ష్యం ఆరుట్లలోని 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'. మేధావుల సలహాలు, విజ్ఞుల సూచనలతో తెలంగాణ విద్యా వ్యవస్థ చరిత్రను .మిగతా 2లో

# కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం

## బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం

## బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు



**సంగారెడ్డి,జూన్16 (నమస్తే ఉదయం)**

కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితో పాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే ..మిగతా 2లో

### కరోనాలో కూడా కెసిఆర్

# రైతుబంధు ఏనాడూ ఆపలేదు

## కేసీఆర్ హయాంలో స్కీంలు..కాంగ్రెస్‌లో స్కామ్‌లు

## రేవంత్ ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను

## కేసులు పెట్టినా భయపడేది లేదన్న హరీష్ రావు



**కరీంనగర్,జూన్ 16 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు .మిగతా 2లో

# క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు

## యుద్ధమేఘాలు తొలగడంతో ధరలకు మళ్లీ రెక్కలు

**న్యూఢిల్లీ,జూన్16 (నమస్తే ఉదయం)**

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో బంగారానికి మళ్లీ డిమాండ్ పెరుగుతోంది. ముడి చమురు ధరలు తగ్గుముఖం ..మిగతా 2లో





# జీ7 సదస్సులో మోదీ..

# ట్రంప్‌తో కరచాలనం

**న్యూఢిల్లీ, జూన్16 (నమస్తే ఉదయం)**

ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు ప్రారంభమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ కరచాలనం చేశారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ ప్రత్యక్షంగా పలకరించుకోవడం ఇదే మొదటిసారి. ఫ్రాన్స్‌లోని ఎవియాన్ వేదికగా జరుగుతున్న 52వ జీ-7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జీ-7 సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సంప్రదాయ 'ఫ్యామిలీ ఫోటో' సెషన్ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్దిసేపు ముచ్చటించారు. ఇద్దరు నేతలు కరచాలనం చేసుకోగా, మోదీ భుజంపై ట్రంప్ ఆప్యాయంగా తట్టారు. గతేడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో జరిగిన పర్యటన తర్వాత వీరిద్దరూ నేరుగా కలుసుకోవడం ఇదే తొలిసారి. ఆ తర్వాత ...మిగతా 2లో

# చిన్న కాంట్రాక్టర్లకు ప్రజా ప్రభుత్వం అండ

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ

**హైదరాబాద్, జూన్16 (నమస్తే ఉదయం)**



రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# సీవరేజ్ సమస్యలపై ఆకస్మికంగా పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

## తక్షణ చర్యలు, శాశ్వత పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 16 (నమస్తే ఉదయం)**



హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ సర్కిల్ పరిధిలోని నవీన్ నగర్ కాలనీ, ఆనంద్‌నగర్ ప్రాంతాల్లో నెలకొన్న సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రోడ్లపై నిలిచిపోతున్న మురుగు నీటి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎండీ, సంబంధిత అధికారులతో కలిసి సమస్యల మూలకారణాలపై సమీక్ష నిర్వహించారు. సీవరేజి లైన్ లలో పేరుకుపోయిన పూడిక కారణంగా పలు ప్రాంతాల్లో ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తుతున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక డీ-సిల్టింగ్ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారానికి కనీసం ఒక్కసారైనా ప్రతి మ్యాన్ మ్యాన్‌హోల్ ను తనిఖీ చేసి డీ-సిల్టింగ్ నిర్వహించాలని సూచించారు. డీ-సిల్టింగ్ చేపట్టిన మురుగు లైన్ల వివరాలు, మ్యాన్‌హోల్ లలో నుంచి తొలగించిన పూడిక పరిమాణం, చేపట్టిన నిర్వహణ పనుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.తరచూ ఓవర్‌ఫ్లో అయ్యే మ్యాన్‌హోల్ లను గుర్తించి వాటిపై రెడ్ పెయింట్‌తో వేయాలని ఎండీ ఆదేశించారు. దీని ద్వారా సమస్యాత్మక మ్యాన్‌హోల్ లను త్వరితగతిన గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా కస్టమర్ కేర్‌కు తరుచూ ఫిర్యాదులు అందుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అటువంటి సమస్య ప్రాంతాలపై వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించి, సమస్యల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అలాగే మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో సంబంధిత ప్రాంతాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, అవసరమైన సాంకేతిక ప్రతిపాదనలతో కూడిన నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే సీవరేజ్ లైన్ల అప్‌గ్రేడేషన్ కై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు.వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా సెవరేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

**కూలిపోయిన 15 ఏళ్ల మ్యాన్ హోల్:**

అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించిన పరిశీలనలో, సుమారు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఒక డీప్ మ్యాన్‌హోల్ దెబ్బతిన్నట్లు గుర్తించారు. దీంతో ఆ ప్రాంతంలో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి సెవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తుతున్నట్లు అధికారులు వెల్లడించారు.దెబ్బతిన్న మ్యాన్‌హోల్‌ను పునర్నిర్మించడం ద్వారా ఆ ప్రాంతంలో తరచూ సంభవిస్తున్న సెవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యకు గణనీయంగా పరిష్కారం లభించే అవకాశం ఉ ందని అధికారులు తెలిపారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ ప్రభులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తాగునీటి వృథా చేస్తున్న వ్యక్తికి ఫైన్..!

## ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారా హిల్స్ లో జరిగింది. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఖైరతాబాద్ పరిధిలో సీవరేజే సమస్యలపై క్షేత్ర స్థాయిలో సందర్శించారు.. ఆ సమయంలోనే ఆనంద్ నగర్ కాలనీలో ఓ ఇంటిలో సంప్/ఓవర్‌హెడ్ ట్యాంక్ ఓవర్‌ఫ్లో కారణంగా తాగునీటిని వృథా చేస్తున్నారు. దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని హెచ్చరించారు. అంతే కాకుండా వారికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10000 జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్ధని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఉప్పల్‌లో నీటిముంపు, సెవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలపై జాయింట్ ఇన్స్పెక్షన్

## పాల్గొన్న ఈడి పంకజ

**ఉప్పల్, జూన్ 16 ( నమస్తే ఉదయం)**



ఉప్పల్ జోన్ పరిధిలోని రామంతా పూర్--ఉప్పల్ హైవేపై మోడ్రన్ బేకరీ జంక్షన్ వద్ద నీటిముంపు, సెవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలపై జలమండలి మల్కాజిగిరి రీజనల్ ఈడీ పంకజ, జీహెచ్ఎంసీ మల్కాజి గిరి కమిషనర్, ఉప్పల్ జోనల్ కమిషనర్ తదితర అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు.తనిఖీలో వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం, ఉప్పల్ గేమ్ పాయింట్ సమీపంలో 600 మి.మీ. సెవరేజ్ ట్రంక్ మెయిన్‌లో పూడిక పేరుకుపోవడం వల్ల ఓవర్‌ఫ్లో సమస్య ఏర్పడుతున్నట్లు గుర్తించారు. భారీ వర్షాల సమయంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ల ప్రవాహం కూడా నీటిముంపుకు కారణమవుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సెవరేజ్ ట్రంక్ మెయిన్, మ్యాన్‌హోల్స్, క్యాచ్‌పిట్లను సూపర్ సక్కర్ యంత్రాల ద్వారా అత్యవసరంగా డీసిల్టింగ్ చేయాలని, వర్షాల సమయంలో ప్రత్యేక బృందాలతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే నీటిముంపు నివారణకు జీహెచ్ఎంసీ, హైడ్రాతో సమన్వయ చర్యలు చేపట్టాలని సూచించారు.సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రాధాన్యతతో చేపట్టి నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఈడీ పంకజ్ ఆదేశించారు.



# బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉంది

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణులకు అండగా నిలుస్తాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

### పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్

**కూకట్ పల్లి, జూన్ 16 (నమస్తే ఉదయం)**

బ్రాహ్మణ సమాజ అభ్యున్నతి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్, డా. సత్యం శ్రీరంగం నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అమలవుతున్న పథకాలపై విస్తృతంగా చర్చించారు. అర్హులైన పేద బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకురావడంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కీలక పాత్ర పోషిస్తోందని పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ తెలిపారు. స్థానిక బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, అవసరాలను వినతిపత్రం రూపంలో అందజేయగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ "ప్రజాప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. బ్రాహ్మణుల అభివృద్ధి, ఆర్థిక సాధికారత కోసం కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. అలాగే బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చేపడుతున్న సేవలను అభినందించిన ఆయన, పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ నాయకత్వంలో పరిషత్ మరింత బలోపేతమై బ్రాహ్మణ సమాజానికి విశేష సేవలు అందిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య, హరిహర క్షేత్రం చైర్మన్ మూర్తి, సుబ్బా రావు, పంచగంగేశ్వర్, శ్రీరంగం శ్రీనివాసాచార్యులు, కొండపాక కృష్ణమాచార్యులు, శ్రీరంగం శేషాచార్యులు, కాండూరి మోహన్, శ్రీరంగం కృష్ణమాచార్యులు, శ్రీరంగం మోహన్, అభినయ్, చక్రపాణి తదితర బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు

**మొదటి పేజీ తరువాయి...**

పట్టడంతో ద్రవ్యోల్బణం భయాలు తొలగిపోయాయి. దీంతో, వడ్డీ రేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ పెంచే అవకాశాలు తక్కువని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తమ పెట్టుబడులను యూఎస్ ట్రెజరీ బాండ్‌ల నుంచి మరింత లాభదాయకమైన బంగారం వైపు మళ్లిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయని అంటున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,540గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,38,910ల వద్ద కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలోని ప్రధాన ప్రాంతాల్లో ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో ఉన్నాయి. నిన్న దేశంలో మేలిమి బంగారం ధర ఏకంగా రూ.2,450ల మేర పెరిగిన విషయం తెలిసిందే.

# కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కారు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు.



# ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16(నమస్తే ఉదయం):**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ధరూర్ మండలం జాంపల్లిలోని ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం రేవతి ఆద్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజుజలైన ఉపాధ్యాయులు ఉంటారని.. ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉ పాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న మోంటెస్సోరి స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16 ( నమస్తే ఉదయం)**



అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న అలంపూర్ లోని మోంటెస్సోరి పాఠశాల యాజమాన్యంపై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మికు ఖూఖీ× రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని, తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపే విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, పాఠశాలలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని, స్థానిక విద్యార్థులకు తక్కువ ఫీజులతో సీట్లు కేటాయించి విద్యను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం

**మొదటి పేజీ తరువాయి...**

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉ ండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు. దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం

**మొదటి పేజీ తరువాయి...**

తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. ఎంఎంటీఎస్ ఫేజ్-2కు నాడు కేసీఆర్ సహకరించలేదు. అయినప్పటికీ ప్రధాని చేతులమీదుగా ప్రారంభించాం. తెలంగాణకు రాదనుకున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించాం. రాష్ట్రాల్లో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉన్నా అందరికీ కేంద్రం సహకారం అందిస్తోంది. మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలని మండిపడ్డారు.

# ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్

**మొదటి పేజీ తరువాయి...**

విప్లవాత్మక సంస్కరణలతో తిరిగి రాయాలన్న నా సంకల్పానికి రూపం 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' అని పేర్కొన్నారు. చరిత్ర పుటల్లో కలిసిపోతున్న సర్కారు బడి ప్రజా పాలనలో నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని మించిన వైభవంతో, సకల సౌకర్యాలతో, ఆధునిక వసతులతో, పిల్లల మేధో వికాస్ క్షేత్రంగా నిలవబోతోంది. తెలంగాణ బిడ్డల పాలిట సరస్వతీ కటాక్ష ఆలయంగా రూపుదిద్దుకున్నది. ఆకలి తీర్చి, అక్షరాలు నేర్పి, ఆటను ప్రోత్సహించి పిల్లల్లో మనోవికాసం వికసించేలా, మట్టిలో మాణిక్యాలను తీర్చి దిద్దే సకల హంగులతో రూపుదిద్దుకున్న నా మానస పుత్రిక ఈ పాఠశాల. 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'కు రూపం ఇచ్చే కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. విద్యార్థులకు అభినందనలు. ఆరుట్లలో ఆవిష్కృతమవుతున్న నేటి ఈ 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఆరంభం మాత్రమే. తెలంగాణ వ్యాప్తంగా భవిష్యత్‌లో వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నెలకొల్పడం తదుపరి మా కర్తవ్యం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జీ7 సదస్సులో మోదీ.. ట్రంప్‌తో కరచాలనం

**మొదటి పేజీ తరువాయి...**

జరిగిన అవుట్‌రీచ్ సెషన్‌లోనూ ఇరు దేశాల అధినేతలు పక్కాపక్కనే కూర్చుని చర్చల్లో పాల్గొన్నారు. అంతకుముందు సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆనవాయితీ ప్రకారం, మోదీ జీ7 దేశాల నేతలు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులను కలిశారు. ఫ్యామిలీ ఫోటోలో మోదీతో పాటు యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసి ఉన్నారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా తదితర అగ్ర దేశాల నేతలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేడు రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, కాటేదాన్, హిమాయత్ సాగర్, మైలార్ దేవుపల్లి, శంషాబాద్, షాపూర్ లలో**

**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జూన్ 16(నమస్తే ఉదయం)**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎ దుర్గా నగర్, కళ్ళు కాంపౌండ్ ప్రాంతం, దుర్గా హిల్స్, నాగ మల్లయ్య వెంచర్, దుర్గామాత టెంపుల్, అయ్యప్ప స్వామి టెంపుల్, శాంతినగర్, గణేష్ నగర్, పైనిర్ స్కూల్, గవర్నమెంట్ స్కూల్, విజయ్ సేల్స్, న్యూ మై ఫిల్, శ్రీనివాస హాస్పిటల్ ప్రాంతం, కన్యకా పరమేశ్వరి స్వామి టెంపుల్, రవి బ్రిలియంట్ స్కూల్, హోండా షోరూం ప్రాంతం, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు లక్ష్మిగూడ విలేజ్, రాజీవ్ గృహకల్ప భవన సముదాయం, గణేష్ నగర్, బృందావన్ కాలనీ, వాంబే కాలనీ, నిత్య వెంచర్, మోడీ బిల్డర్స్, ఇండస్ట్రియల్ ఏరియా, మల్లన్న టెంపుల్ ప్రాంతం, స్విమ్మింగ్ పూల్ ఏరియా, కర్ని మాత టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**మైలార్ దేవ్ పల్లి లో...**

మైలార్ దేవ్ పల్లి విలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రగతి కాలనీ, మొగల్ కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించటం, ఇతర నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సెక్షన్ పరిధిలో భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నర్సారెడ్డి కాలనీ, పావన్ పెటల్స్, కేకే కన్వెన్షన్, రాధానగర్, రాధానగర్ ఫేజ్-××, రఘురామ్ నగర్ మొదలైన ప్రాంతాలు,మధ్యాహ్నం 14:30 గంటల నుండి. నుండి 17:00 గంటల వరకు హైదర్షాకోట్ ఫీడర్ పరిధిలో గల వెంకటేశ్వర కాలనీ, ప్రశాంత్ నగర్, బృందావన్ కాలనీ, తిరుమల గార్డెన్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్, పావని హార్మొనీ విల్లాస్, సాయి శక్తి



అపార్ట్మెంట్స్, జండాగల్విల్లాస్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్పహాడ్ విద్యుత్ సెక్షన్లో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించటం కోసం ఇందిరా గాంధీ సొసైటీ,ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పద్మశాలిపురం ఫీడర్ పరిధిలో పద్మశాలిపురం, మధుబన్, టీఎన్జీఓ కాలనీ, ఆపోృ కాలనీ,మధ్యాహ్నం 14:30 గంటల నుండి. 17:00 గంటల వరకు పహల్ ఫుడ్స్ ఫీడర్ పారిశ్రామిక ప్రాంతం లోని ఇంద్రగాంధీసొసైటీ పారిశ్రామిక ప్రాంతం లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఉదయం 02:30 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైనర్స్ కాలనీ, ఎన్ఆర్ఐ టౌన్షిప్, రాధా రియల్టీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ఎం ఎన్క్లేవ్ 1 ь 2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్ ь కృతి విల్లాస్ , ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కిస్మత్పూర్ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆర్.వి. నిర్మాణ్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్కీ విల్లా, క్వాదర్ ఎన్ఆర్ఐ మొదలైన వాటిలో నిలిపివేయడం జరుగుతుందన్నారు.

**రాజేంద్రనగర్ లో**

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం సబ్స్టేషన్లో లైన్ క్లియరెన్స్ కోసం అత్యవసరంగా చెట్లు నరికే పని కారణంగా బుధవారం బుద్వేల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:00 వరకు (2 గంటల 30 నిమిషాలు) బుద్వేల్, టీచర్స్ కాలనీ, సాయి కృష్ణ కాలనీ, గ్రీన్ సిటీ, బుద్వేల్, జనచైతన్య ఫేజ్-×××, రాజేంద్రనగర్, రాజేంద్రనగర్(వి) ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:00 వరకు (2 గంటల 30 నిమిషాలు) బన్సిలాల్ నగర్, బుద్వేల్, హెచ్వి రాజేంద్ర నగర్, జనచైతన్య ఫేజ్-×××, ఓల్డ్ విలేజ్ బుద్వేల్, రాజేంద్ర నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. 10:00 నుండి 13:00 వరకు , 14:00 నుండి 17;00 వరకు నిర్వహణ, చెట్ల నరికివేత కారణంగా సంఘిగూడ , చిన్న గోల్కొండ ఏ జి ఎల్ ఫీడర్లలో విద్యుత్ పరిధిలో సంఘిగూడ గ్రామం, పెద్ద గోల్కొండ గ్రామం, రాయికుంట, హర్షగూడ, శంకరాపురం రోడ్డు,మధ్యాహ్నం

చిన్న గోల్కొండ గ్రామం, బహదుర్గూడ, మదీనా గుట్ట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం బుధవారం నిద్దుర సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సెక్షన్ పరిధిలోని కుటీరం ఫీడర్ , ముచ్చింతల్ ఫీడర్ పై నిర్వహణ పనులు చేపట్టబడుతున్నందున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు

ముచ్చింతల్ మదనపల్లి పాత తండా -- మేకలబండ తండా స్వర్ణభారత్ ట్రస్ట్ జిమ్స్ కాలేజ్ , కిమ్స్ హాస్పిటల్, స్వామివారి కుటీరం నేత్ర విద్యాలయ మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు

11 కెవి పార్కింగ్ ఫీడర్, 11 కెవి యాగన్శాల ఫీడర్ , 11 కెవి ఐడియల్ ఫీడర్ పరిధిలో జేబీఎం గార్డెన్ మదనపల్లి పాత తండా ఫార్మ్ హౌసెస్ గచ్చుభా తండా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు 11 కెవి శంకరాపురం టౌన్ ఫీడర్ , 11 కెవి జిమ్స్ ఫీడర్ పరిధిలో తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ భాగీరథ కాలనీ సుభాషనా గ్రీన్ హమీదుల్లానగర్ రోడ్, మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు 11 కెవి శంకరాపురం ఏజీయల్ , ఐఎంటి కాలేజ్ ఫీడర్ పరిధిలో శంకరాపురం గ్రామం కాలేజ్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



మైలార్దేవుపల్లి డివిజన్ ప్రగతి కాలనీ, టాటానగర్ బస్తీలలో మంగళవారం మాజీ కౌన్సిలర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలిం చారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. - బుద్వేల్, నమస్తే ఉదయం




సామూహిక అక్షరాభ్యాసం లో పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయులు

## గణేశ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ గణేశ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో మం గళవారం సామూహిక అక్షరాభాస్యం కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జి ప్రధానోపాద్యాయురాలు సుధ ఆధ్వర్యంలో నూతనంగా చేరిన విద్యార్థుల చేత మొదట గా సరస్వతీదేవికి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం అక్షరాభాస్యం చేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాద్యాయురాలు సుధ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య రాజశేఖర్ గౌడ్, శరత్ భాబు, రోహిణి, సరోజ, సంతోష, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.








ప్రభుత్వ పాఠశాలలో6వ తరగతిలో సీట్లు దొరకని విద్యార్థులు ..

చిన్నారులతో బీ ఆర్ ఎస్ నాయకులు

## ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిలో చేరడానికి సీట్లు లేవు

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

మైలార్ దేవుపల్లి డివిజన్ లో ఐదవ తరగతి వరకు చదివిన విద్యార్థులకు 6వ తరగతి సీటు దొరకడం లేదని, దీనిపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి చదువుకోవాలని ఆశ పడుతున్న ప్రతి విద్యార్థికి అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం బీఆర్ఎ ఎస్ నాయకులు ఎస్ వెంకటేశ్, కొలన్ సుబాష్ రెడ్డి, నోముల రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్ లు మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో గల జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. చాలా పాఠశాలలో ఆరవ తరగతి లో చేరడానికి విద్యార్థులకు సీట్లు ఉండటం లేదన్నారు.



పిల్లర్ నెంబర్ 265 బెస్ట్ ప్రైజ్ వద్ద మురుగు నీటి కాలువ ద్వారా డ్రైనేజీ నీరు సులభంగా వెళ్లడానికి ఎస్కవలేటర్ ద్వారా పనులు చేస్తున్న సిబ్బంది





పిల్లర్ నెంబర్ 191 వద్ద డ్రైనేజ్ కాలువను శుభ్రం చేస్తున్న హైడ్రా సిబ్బంది

## నీరు నిలచి ఉండే ప్రాంతాల వద్ద పూడిక తీత పనులు చేపట్టిన హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

వర్షాలకు రోడ్లపై నీరు నిలువ ఉండే ప్రాంతాల వద్ద జీహెచ్ఎంసీ ఇం జనీరింగ్ విభాగం సిబ్బంది, హైడ్రా సిబ్బంది మంగళవారం పనులు చేపట్టారు. ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 191 వద్ద పూడిక తీసిన మట్టిని, ఫోర్ట్వ్యూ కాలనీ వద్ద పూడిక తీసి ఆ మట్టిని తొలగించారు. దీని వల్ల నీరు నిల్వకుండ ఉంటుందని సిబ్బంది తెలిపారు. పీడీపీ చౌరస్తా నుంచి శివరాంపల్లి వెళ్లే మార్గంలో పిల్లర్ నెంబర్ 265 వద్ద గల బెస్ట్ ప్రైజ్ వద్ద మురుగునీటితో నిండి ఉన్న నాలా ను ఎస్కవలేటర్ సహాయంతో నాలాలోకి వెళ్లే టట్లు చేశారు. గతంలో ఇక్కడ వర్షం నీరు నిల్వ ఉండటానికి సంప్ కట్టినప్పటికి అది నిరుపయోగంగా మారింది. మురుగునీరు నిలచి ఓపెన్ నాలా గా మారడంతో ఎస్కవలేటర్ సహకారంతో ఆ నీరు వెళ్లే ఏర్పాట్లు చేశారు.



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందచేస్తున్న బుద్వేల్ గ్రీన్ సిటీ ప్రజలు

## తమను ఇండ్లు కట్టుకోకుండ మాజీ కౌన్సిలర్ కె.ఎస్ దయానంద్ అడ్డుతగులుతున్నాడంటు బాదితుల ఆవేధన

**రోడ్డు స్థలంలో ఇళ్లు కడుతున్నందుకే వద్దని చెబుతున్నాను: మాజీ కౌన్సిలర్ కెఎస్ దయానంద్**

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

బుద్వేల్ టీచర్స్ కాలనీ లో ముప్పై సంవత్సరాలుగా ఉంటున్న తాము తమ స్వంత స్థలాలలో ఇండ్లు కట్టుకుంటుంటే అడ్డుకుంటు ఇబ్బందులకు గురి చేస్తున్న మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్ నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతు బాధితులు మంగళవారం రాజేం ద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. తమ స్థలాలకు ఇంటి నెంబర్లు, కరెంటు మీటర్లు ఉన్నాయని, తమ ఇంటికి 30 ఫీట్ల రోడ్డు ఉందని, అయితే మేము రోడ్డు ను ఆక్రమించామని చెబుతు తమను వేదిస్తున్నాడన్నారు. తమకు న్యాయం చేయాలని టీచర్స్ కాలనీ కి చెందిన నలభై మంది సంతకాలు చేసిన వినతి పత్రం తో జోనల్ కమిషనర్ ను కలసి విన్నవిం చుకున్నారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ ను కూడా కలసి విన్నవిం చుకున్నామని గుర్తు చేశారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. జోనల్ కమిషనర్ ను కలసిన వారిలో టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నందిగామ నర్సింహ్మా, బాదితులు కోరని శ్రావణ్ కుమార్, కోరని నరేందర్, గుంటి శమంత, ఎం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**1974లో చేసిన లే ఔట్లోని రోడ్డులో కడుతున్నారు కె ఎస్ దయానంద్**

బుద్వేల్ టీచర్స్ కాలనీ లో 1974లో చేసిన లే ఔట్ లో నేను ఇంటి స్థలం కొన్నాను. నా ఇంటి స్థలం పక్కన ఉన్న రోడ్డులో ఇళ్లు కడుతున్నారు. అలా కట్టవద్దని అన్నందుకు నేను ఆడ్డుకుంటున్నానని చెబుతున్నారు. నా వద్ద ఆ స్థలానికి సంబందించిన లే ఔట్, నేను కొనుగోలు చేసిన పత్రాలు అన్ని ఉన్నాయి. రోడ్డును వదిలి కట్టుకోవాలని చెబుతున్నాను.





ఉచిత వైద్య శిబిరం లో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

## లక్ష్మీగూడలో ఉచిత వైద్య శిభిరం

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

ప్రతి ఒక్కరు ప్రతి రోజు మార్నింగ్ వాక్ చేయాలని సుజాత హాస్పిటల్ కు చెందిన డాక్టర్ సంపత్ అన్నారు. పాస్టర్ అనిల్ చాబ్రీ సహకారంతో మంగళవారం లక్ష్మీగూడ లో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న వారికి వివిధ రకాల మందులను, బలం టానిక్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్, సిస్టర్ సుజాత, పాస్టర్ అనిల్ చాబ్రీ లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండాలంటే నిత్యం వ్యాయయం చేయాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అహార నియమాలు పాటించాలన్నారు.

## భక్తీ శ్రద్దలతో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం



బిషప్ డాక్టర్ ఆర్ ఐ వంశీధర్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు



బ్రైడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టరమ్మ సిస్టర్ స్వర్ణలత ను సన్మానిస్తున్న పాస్టమ్మలు

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

క్రైస్తవ సంఘాలలో కాపరులు ప్రభువు రాజ్యం లో ఉద్యోగులు లాంటి వారని బైబిల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ కు చెందిన బిషప్ డాక్టర్ ఆర్ వంశీధర్ అన్నారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోఫిప్ ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీగూడ వాంబే కాలనీ సమీపంలో గల బ్రైడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సంఘం లో జరిగిన పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మారుతున్న ప్రపంచంలో మందను కాయడం ఎలా అనే అంశం పై ప్రసంగించారు. సంఘాలు, విశ్వాసులు అందరు యేసు ప్రభువు కు చెందిన వారని, సంఘాలకు కాపరులుగా ఉన్నవారు యేసయ్య పనివారని గుర్తు చేశారు. ఈ సమావేశానికి పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పాస్టర్ గుంటి డానియేల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి స్వర్ణకుమార్, అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు, కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పాస్టర్ ప్రమోద్ కుమార్, కమిటీ సభ్యులు పాస్టర్ యేసు రత్నం, బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేల్, పాస్టరమ్మల ఫెలోషిప్ అధ్యక్షురాలు సిస్టర్ పి అనురాధ, ప్రధాన కార్యదర్శి సిస్టర్ ఎన్ స్వర్గ రాజారాం, బ్రైడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాస్టరమ్మ స్వర్ణలత, పాస్టర్ అనిల్ చాబ్రి తదితరులు పాల్గొన్నారు.

## నీటి బకెట్లో పడి 15 నెలల చిన్నారి మృతి

**బుద్వేల్, జూన్ 16 (నమస్తే ఉదయం)**

మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మహ్మదీయ కాలనీ లో విషాధన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 15 నెలల వయస్సు గల మహ్మద్ జావియాన్ ప్రమాదవశాత్తు ఇంట్లో ఉన్న నీటి బకెట్ లో పడి మృతి చెందాడు. సోమవారం రాత్రి 9 గంటల సమయ లో చిన్నారి తల్లి ఒమేరా వంట పనిలో నిమగ్నమై ఉంది. చిన్నారి మహ్మద్ జావియాన్ ఆడుకుంటు వెళ్లి నీటితో నింపిన బకెట్ లో పడిపోయాడు. కొంత సేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ బాలుడు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ ఘటన లో ఆ బాలుడి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్డీఎస్ ఆనకట్టను బోర్డు పరిధిలోకి తెచ్చి, నూతన నిర్మాణాన్ని చేపట్టాలి

**ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16 ( నమస్తే ఉదయం)**





రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (=ఇూ) ఆనకట్టను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (ఖ=వీదీ) పరిధిలోకి తీసుకువచ్చి, 75 ఏళ్ల నాటి ఈ పాత నిర్మాణాన్ని పూర్తిగా పునరుద్ధరించాలని ఆర్డీఎస్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కేఆర్ఎంబీ చైర్మన్, సభ్యులు, కర్ణాటక ప్రాంత చీఫ్ ఇంజనీర్లు (జజుం), మరియు స్థానిక నీటిపారుదల శాఖ అధికారులు ఆర్డీఎస్ హెడ్ వర్క్సను సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన ఆనకట్ట ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సీతారాం రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఆర్డీఎస్ ఆనకట్ట నిర్మించి 75 ఏళ్లు దాటిపోవడంతో ఎక్కడికక్కడ దెబ్బతిన్నది. దీని కట్టలు, కన్‌స్ట్రక్షన్ మరియు రివర్ స్లూయిస్‌లను మార్చి సరికొత్త స్ట్రక్చర్‌ను నిర్మించాల్సిన అవసరం ఉంది. దీనిపై స్పందించిన అధికారులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కర్ణాటక ప్యాకేజీ పనుల నత్తనడక: కర్ణాటక పరిధిలో ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 పనులు ఇంకా పూర్తి కాలేదు. ప్యాకేజీ-2 పనులు పూర్తి కానంత వరకు, ప్యాకేజీ 3 మరియు 4 పనులు చేసినా మన ప్రాంతానికి రావలసిన వాటా నీరు (డిశ్చార్జ్) సక్రమంగా రాదు. 30 టీఎంసీల రిజర్వాయర్ ఏర్పాటు: ఆర్డీఎస్ ఎగువ ప్రాంతాల నుండి దాదాపు 150 నుండి 400 టీఎంసీల వరద నీరు వృథాగా శ్రీశైలం ప్రాజెక్టుకు వెళ్తోంది. ఈ నీటిని నిల్వ చేసుకునేందుకు ఆర్డీఎస్ పరిధిలో ఒక 30 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను నిర్మించాలి. కంపల పేరుకుపోయిన కెనాల్: దాదాపు రెండు కిలోమీటర్ల మేర కెనాల్ వెంబడి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నడిచి పరిశీలించగా, కెనాల్ అంతా పిచ్చి మొక్కలు, కంపలతో నిండిపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా మారింది.

**అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి:**

ఈ కీలకమైన ఉమ్మడి రాష్ట్రాల ప్రాజెక్టు సందర్శనకు కర్ణాటక అధికారులు పూర్తి సమాచారంతో, బుక్‌లెట్లతో హాజరయ్యారు. పైగా తెలంగాణ ప్రభుత్వం నుండి ₹30 కోట్ల బకాయిలు రావాలని వారు బోర్డుకు విన్నవించారు. అయితే, మన ప్రాంతానికి చెందిన కీలక అధికారులు (జజు, ాజు) ఈ క్షేత్రస్థాయి పరిశీలనకు హాజరుకాకపోవడం, ఉన్న చిన్న అధికారులు కొత్తవారు కావడం వల్ల సరైన సమాధానం చెప్పలేకపోయారని సీతారాం రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక పొలిటీషియన్స్ కూడా ఎవరూ రాకపోవడం విచారకరమన్నారు.

**ఢిల్లీకి సర్వపక్ష ప్రతినిధి బృందం:**

కేఆర్ఎంబీ చైర్మన్‌కు ఈ ప్రాంత సమస్యలపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందని, కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులం అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి ఈ అంతర్రాష్ట్ర ప్రాజెక్టును పూర్తిగా బోర్డు పరిధిలోకి తీసుకువచ్చేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.






# ఆ గ్రామంలో మద్యం విక్రయిస్తే రూ.90వేల జరిమాన

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16(నమస్తే ఉదయం)**

గ్రామస్తులు ఏకమై స్వచ్ఛందంగా గ్రామంలో మద్యపానం నిషేధిస్తూ మంగళవారం తీర్మానం చేసుకొని అలంపూర్ మండలంలో ఆదర్శంగా నిలిచారు. అలంపూర్ మండలంలోని గుందిమల్ల గ్రామంలో మద్యం అమ్మకాలు నిషేదించాలని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుష్పావతి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తీర్మానానికి విరుద్ధంగా గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంతోషంగా జీవించాల్సిన కుటుంబాలు మద్యం కారణంగా చెల్లాచెదురు అవుతున్నాయన్నారు. మద్యానికి బానిసైన వారి ఆరోగ్య పరిస్థితులు రోజురోజుకు క్షీణించి.. అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అనంతరం గ్రామ వార్డు మెంబర్లు,మహిళలు మద్యం విక్రయాలకు పాల్పడితే రూ.90వేల జరిమాన,, గ్రామంలో మద్యం అమ్ముతున్న వారిని రెడ్ హ్యాండ్ గా పట్టిస్తే 10000 నగదు ప్రోత్సాహం అందించడంతో పాటు పలు అంశాలతో కూడిన తీర్మాణం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.


# ఆర్డీఎస్ ఆనకట్టపై కర్ణాటక ప్రభుత్వం అక్రమ కట్టడం

**తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను అక్రమంగా తరలించేందుకు యత్నిస్తున్న కర్ణాటక ప్రభుత్వం**

**రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ఆనకట్ట వద్ద కర్ణాటక ప్రభుత్వ నిర్మిస్తున్న అక్రమ లిఫ్ట్ పనులను నిలిపి వేయాలి**

**ఆయకట్టు రైతుల తీవ్ర ఆగ్రహం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16 (నమస్తే ఉదయం)**



ఆర్డీయస్ ఆనకట్ట ద్వారా తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటాను అక్రమంగా తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వ కుట్రపనుతోంది. రాజోలిబండ (=ఇూ) ఆనకట్ట పరిధిలో కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా చేపడుతున్న కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు తెలంగాణ రైతాంగానికి ఆందోళన కలిగిస్తోంది. తాగునీటి అవసరాల పేరుతో కర్ణాటక ప్రభుత్వం ఆర్డీయస్ ఆనకట్టకు కేవలం 100 మీటర్ల దూరంలోనే ఎగువ భాగంలో 2 టీఎంసీల నీటిని అదనంగా తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఈ కొత్త ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని, నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తాజా గా బయటపడింది.అంతర్రాష్ట్ర ఒప్పందాల ప్రకారం అర్డీఎస్ ఆనకట్ట ద్వారా తెలంగాణ ఆయకట్టుకు రావాల్సిన నీటిలో 17.1 టీఎంసీలకు గాను ఇప్పటికే సగం కంటే తక్కువ (కేవలం 5 నుంచి 7 టీఎంసీలు) మాత్రమే అందుతోంది. ఇప్పుడు ఆర్డీయస్ ఆనకట్టకు కూతవేటు దూరంలో కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో మరో రెండు టీఎంసీల సాగు నీరు లాగేసుకుంట్ను తెలంగాణ రైతాంగానికి చుక్క నీరు కాక డా దక్కే పరిస్థితి లేదు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన వాటా కంటే ఇప్పటికే చాలా తక్కువగా (కేవలం 5 నుంచి 7 టీఎంసీలు మాత్రమే) సాగునీరు అందుతోందని, ఈ తరుణంలో డ్రింకింగ్ వాటర్ పేరుతో మరో 2 టీఎంసీలను కర్ణాటక ఎగువనే తరలిస్తే, ఆర్డీఎస్ కాలువ పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని మేధావులు, రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టాల ప్రకారం ఉమ్మడి ఆనకట్టల వద్ద ఎలాంటి కొత్త ప్రాజెక్టులు చేపట్టాలన్నా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) మరియు దిగువ రాష్ట్రమైన తెలంగాణ అనుమతులు తప్పనిసరి. కానీ కర్ణాటక ప్రభుత్వం ఈ నియమాలను తుంగలో తొక్కి పనులు జరుపుతోంది. తాగునీటి ప్రాజెక్టుగా కలరింగ్ ఇస్తూ, భవిష్యత్తులో దీనిని సాగునీటి అవసరాలకు మళ్లించి చివరి ఆయకట్టు (గద్వాల, అలంపూర్ ప్రాంతాల) రైతుల పొలాలను ఎండబెట్టడానికే ఈ కుట్ర జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మరియు నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఈ అక్రమ రిజర్వాయర్ పనులను నిలిపివేయాలని తెలంగాణ రైతాంగం కోరుతోంది. కర్ణాటక ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వెనక్కి తీసుకోకపోతే, తెలంగాణ రైతాంగం పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని ఆయకట్టు రైతులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) కు అధికారికంగా తక్షణమే ఫిర్యాదు చేసి, అంతర్రాష్ట్ర ఒప్పందాల ఉల్లంఘనపై స్టే తీసుకవచ్చి, తెలంగాణ ఆర్డీఎస్ పరిధిలోని లక్షలాది ఎకరాల ఆయకట్టును, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రైతాంగం కోరుతోంది.



# బానిసత్వ జిజియా పన్ను నుంచి విముక్తి

**శతాబ్దాల పరాయి పద్ధతులకు స్వస్తి పలుకుతూ తిరిగి సాంప్రదాయ వృత్తి ధర్మాన్ని పునరుద్ధరించిన రజక సోదరులు**

**జమ్ములమ్మ దేవాలయం వద్ద పునరుద్ధరించబడిన సాంప్రదాయ ఆచారాలు: పూర్వ వైభవాన్ని చాటుకున్న రజక సామాజిక వర్గం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 16 ( నమస్తే ఉదయం)**

నడిగడ్డ ఇలవేల్పు అయిన జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ అవ్వ దేవాలయం సాక్షిగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గత 900 సంవత్సరాల క్రితం ముస్లిం రాజుల కాలంలో హిందువులపై బలవంతంగా రుద్దబడిన పరాయి సంస్కృతి, హలాల్ పద్ధతులు మరియు జిజియా పన్ను లాంటి చారిత్రక బానిసత్వపు అవశేషాల నుండి నేటితో జమ్ములమ్మ ఆలయానికి పూర్తి విముక్తి లభించింది.మన హిందూ సాంప్రదాయాల ప్రకారం.. గ్రామ దేవతల ఆలయాల వద్ద సమర్పించే జంతుబలి ప్రక్రియ అనేది మన ఇంటి ఆడబిడ్డలుగా మనం భావించే రజక (చాకలి) సామాజిక వర్గానికి చెందిన సాంప్రదాయక వృత్తి ధర్మం. కానీ కాలగమనంలో పరాయి పాలకుల ఒత్తిళ్లు, వివిధ కారణాల వల్ల ఈ ఆచారం మరుగునపడి, హిందర్జీతర పద్ధతులు ఇక్కడ చొరబడ్డాయి.ఈ సుదీర్ఘ బానిసత్వపు పద్ధతులను అధిగమించి, ఆత్మీయ హిందూ బంధువులందరి ఐక్యతతో మంగళవారం జమ్ములమ్మ అవ్వ ఆలయం వద్ద తిరిగి రజక సోదరులు తమ పురాతన వృత్తి ధర్మాన్ని, పూజా విధులను శాస్త్రోక్తంగా పునరుద్ధరించారు. పరాయి పద్ధతులను పూర్తిగా నిరసిస్తూ, మన స్వధర్మాన్ని నిలబెట్టుకునేలా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల నడిగడ్డ హిందూ సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది.ఈ చారిత్రాత్మక మార్పు నడిగడ్డ ఆధ్యాత్మిక వైభవానికి, హిందూ సమాజంలోని అన్ని వర్గాల ఆత్మీయ ఐక్యతకు నిదర్శనమని ఆలయ పెద్దలు, హిందూ బంధువులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, రజక సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ శిక్షణ శిబిరం విజయవంతం

**బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సిద్ధం కావాలి**

**-- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 16(నమస్తే ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా నిర్వహించిన బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్) శిక్షణ శిబిరం ఘనంగా జరిగింది. ఎన్‌కేఎన్ఆర్ వేదికలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పార్టీ విజయానికి బూత్ స్థాయిలో బలమైన నిర్మాణం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బూత్ స్థాయిలో ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఎల్ఏలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శిబిరంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, కో-ఆర్డినేటర్లు సతీష్, శ్రీరంగం సత్యం పాల్గొని బీఎల్ఏల పాత్ర, ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితాల పరిశీలన, పార్టీ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, యాదగిరి, ప్రతాప్ రెడ్డి, పెంటయ్య, సతీష్ రెడ్డి, మొఇజ్, అక్బర్, సునీల్ యాదవ్, అలాగే నాయకులు నరేష్ కుమార్, బాబు, మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీని కూకట్‌పల్లి నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. “బలమైన బూత్‌లే కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాది” అనే నినాదంతో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది

# తెలంగాణ వ్యవసాయం-2047పుస్తకాన్ని విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## అల్దాస్ జానయ్య రచించిన ఇందిరాగాంధీ..హరిత విప్లవ రూపశిల్పి పుస్తకాన్నీ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**బుద్వేల్, జూన్16 (నమస్తే ఉదయం) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయశాఖపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.దీనికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి అల్దాస్ జానయ్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పిజెటిఎయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వ్యవసాయ రంగ అంతర్జాతీయ నిపుణులు సమరేందు మహంతితో కలిసి రచించిన తెలంగాణా వ్యవసాయం-2047సవాళ్ళు మరియు విధాన మార్గదర్శకాలు అన్న నివేదికను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విడుదల చేసారు.అదే విధంగా అల్దాస్ జానయ్య రచించిన అన్న పుస్తకాన్ని కూడా ముఖ్యమంత్రి విడుదల చేశారు.అల్దాస్ జానయ్యని ముఖ్యమంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి ఉపకులపతి ధన్యవాదములు..**

ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న సుమారు 550బోధనా సిబ్బంది పోస్ట్ లని భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని,తదనుగుణంగా సంబంధిత దస్త్రాలని వెంటనే ఆమోదించవలసిందిగా ముఖ్యమంత్రి ఆర్థికశాఖని ఆదేశించినందుకు ముఖ్యమంత్రికి ఉపకులపతి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.రాత పరీక్ష ఆధారంగా, ఎటువంటి మౌఖిక పరీక్షలు లేకుండా పారదర్శకంగా పోస్ట్ ల భర్తీ ప్రక్రియని నిర్వహిస్తామని ఉపకులపతి అల్దాస్ జానయ్య ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.



ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య రచించిన తెలంగాణ వ్యవసాయం 2047 పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి